
మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## హుస్నాబాద్ గడ్డపై ఫార్వర్డ్ బ్లాక్ జెండా ఎగరేస్తాం: వంశీధర్‌రెడ్డి

**హుస్నాబాద్‌రూరల్, జూన్22, ప్రభాతవార్త** హుస్నాబాద్ గడ్డపై ఫార్వర్డ్ బ్లాక్ జెండాను ఎగరేస్తామని ఆ పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు గవ్వ వంశీధర్‌రెడ్డి అన్నారు. గురువారం రోజున పార్టీ 84వ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘన ంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన గవ్వ వంశీధర్‌రెడ్డి సుభా ష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసినివాళి అర్పించి, పార్టీ జెండాను ఆవిష్కరిం చారు. అనంతరం మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ ప్రారంభించిన ఈ పార్టీ 83 వసంతాలు దాటి 84లో అడుగుపెట్టిన సందర్బంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఇక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విష యానికి వస్తే పేరు గొప్ప ఊరు దిబ్బ అనే విధంగా తమ వ్యవహారాలు ఉన్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో ప్రజలు విసిగిపోయారని వచ్చే ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గంలో ఫార్వర్డ్ బ్లాక్ జెండా ఎగరడం కాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ పార్టీ నాయకులు మనోహ ర్‌గౌడ్, గట్టు మల్లేష్, పూదరి రవిందర్‌గౌడ్, రాజేశ్, శ్రీనివాస్, సుజిత్, సృజన్, అజయ్, నిఖిల్ పాల్గొన్నారు.

## కేంద్ర సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించండి : ఎమ్మెల్యే

**హుస్నాబాద్‌రూరల్, జూన్22, ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలం దరికి వివరించాలని మాజీ మంత్రి, హుజురాబాద్ ఎమ్మెల్యే, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. గురువారం రోజున మోడీ 9ఏండ్ల పాలన పూర్తయిన సందర్బంగా మహాజన్ సంపార్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో గురు వారం సాయంత్రం హుస్నాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న పండ్ల దుఖానాలు తిరిగి దేశ ప్రధాన మంత్రి మోడీ ప్రవేశ పెట్టిన పథకాలను వివరించారు. ఈ పథకాలన్నిటిని పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేం దర్‌రెడ్డి, సెన్సార్ బోర్డ్ మెంబర్ లక్కిరెడ్డి తిరుమల, పార్టీ జిల్లా కోశాధికారి, కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, కౌన్సిలర్ మ్యాదరబోయిన వేణుయాదవ్, పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, మండల అధ్యక్షుడు చెక్కబండి విద్యాసాగర్‌రెడ్డి, అక్కన్నపేట మండల అధ్యక్షుడు గొల్లపల్లి వీరాచారి, మహిళా మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట స్వరూప, బిజెవైఎం పట్టణ అధ్యక్షుడు బొప్పిశెట్టి భీమేశ్వర్ పాల్గొన్నారు.



అమరవీరుల కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

## తెలంగాణ అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

### హుస్నాబాద్ ఎమ్మెల్యే ఓడితల సతీష్‌కుమార్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** తెలంగాణ అమరుల త్యాగాలు వెలకట్టలేనివని హుస్నాబాద్ ఎమ్మెల్యే ఓడితల సతీష్‌కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా గురువారం జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ ఉద్యమ అమరవీరుల 19 కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడారు. 1969 తొలి దశ ఉద్యమంలో 369 మంది అసువులు బాశరని తెలిపారు. మలిదశ ఉద్యమం కెసిఆర్ నాయకత్వంలో కనొనసాగిందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించి తిరిగి తెలంగాణ ఇవ్వమని చెప్పడంతో తెలంగాణ ప్రాంతంలోని యువకులు, విద్యార్థులు కలత చెందిన ప్రాణ త్యాగాలు చేశారని తెలిపారు. అమరు త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. సెక్రటేరియట్ ముందు ఏర్పాటు చేసిన తెలంగాణ అమరుల స్మారక స్థూపం తెలంగాణ రాష్ట్ర ప్రజల అశయాలను జ్ఞాపకం చేస్తుందన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ మాట్లాడుతూ అమరుల త్యాగాలను గుర్తించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తెలంగాణ అమరుల కుటుంబాలను కెసిఆర్ ప్రభుత్వం అన్ని విధాలుగా అదుకుంటు అండగా నిలుస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ తదితరులు మాట్లాడారు. అనంతరం తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి సహాపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్, డిఆర్ఓ లక్ష్మీకిరణ్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు సిద్దిపేట పట్టణ మున్సిపల్ పరిధిలోని రంగధాంపల్లి రాజీవ్ రహదారిపై గల అమవీరుల స్థూపానికి జిల్లా పరిషత్ చైర్మన్, కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ తదితరులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## అర్హులైన వారికి ఇళ్లు కేటాయించాలని సిఎంకు వినతి



ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వినతిపత్రం అందజేసి పుష్పగుచ్ఛం ఇస్తున్న మున్సిపల్ చైర్మన్ లలిత సోమిరెడ్డి

**రామచంద్రాపురం, జూన్ 22, ప్రభాతవార్త:** డబుల్ బుడ్ రూం ఇండ్ల కేటాయింపులోమున్సిపాలిటికి చెందిన అర్హులైన పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని వినతి చేస్తూ తెల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ మల్లెపల్లి లలితా సోమిరెడ్డి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు వినతి పత్రం అందచేశారు. మండలంలోని కొల్లూర్‌లో సామూహికంగా నిర్మించిన డబుల్ ఇండ్లను గురువారం ముఖ్యమంత్రి కేసిఆర్ పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్బంగా మున్సిపల్ చైర్మన్ లలిత సోమిరెడ్డి ముఖ్యమంత్రిని కలిసి తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూర్‌లో నిర్మించి ప్రారంభించిన కేసిఆర్ కాలనీలోని డబుల్ ఇండ్లను స్థానిక పేదలకు ప్రాధాన్యత కల్పించాలని వినతి చేసినట్లు వివరించారు. మున్సిపాలిటీకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయాలని కోరినట్లు పేర్కొన్నారు. తెల్లాపూర్‌లోని మనం చెరువును సుందరీకరణ చేసి మినీ ట్యాంక్ బండ్ లాగా అభివృద్ధి పర్చేందుకు నిధులు మంజూరు చేయాలని వినతి చేసినట్లు, ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు చైర్మన్ లలిత సోమిరెడ్డి పేర్కొన్నారు.

## కేసీఆర్ అకుంటిత దీక్ష... అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్ర అవతరణ

### రామాయంపేట మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్

**రామాయంపేట మున్సిపాలిటీ, జూన్ 22, ప్రభాతవార్త :** తెలంగాణ సాధకుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అకుంటిత దీక్షతోపాటు ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రం అవతరణ అని రామాయంపేట మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ అన్నారు. గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలలో భాగంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో అమరవీరుల స్మారక స్తూపం ఏర్పాటు చేసి అక్కడ ఘనంగా నివాళులు అర్పించారు. జోహార్ తెలంగాణ అమ రవీరులకు జోహార్...అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పా టుకోసం ఎందరో అమరులయ్యారని, వారిని యావత్ తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని అన్నారు. వైస్ చైర్మెన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, తహశీల్దార్ మన్నన్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, కౌన్సిలర్‌లు గజవాడ నాగరాజు, దేమె యాదగిరి, సుందర్‌సింగ్, చిలుక గంగాధర్, కో ఆప్షన్ సభ్యులు పాతూరి ప్రభావతి, ఐరేని పృధ్వీరాజ్‌గౌడ్, ఎస్‌కె. అహ్మద్, నాయకులు కొండల్‌రెడ్డి, మెప్మా ఆర్‌పిలు మర్కు లావణ్య, రజిత, రూప, వసంతతో పాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అమరుల స్తూపం ఏర్పాటు చేసి నివాళులు అర్పిస్తున్న చైర్మెన్ జితేందర్‌గౌడ్, పాలకవర్గం సభ్యులు

# పటాన్ చెరుకు సీఎం వరాల జల్లు



ఆసుపత్రి భవననిర్మాణానికి భూమిపూజ నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్

**రూ.200 కోట్లతో నిర్మించే ఆసుపత్రికి భూమిపూజ**
**ఒక్కో మున్సిపాలిటీకి రూ.30 కోట్లు..**
**డివిజన్‌కు రూ.10 కోట్లు**
**కేటాయించిన ముఖ్యమంత్రి కేసీఆర్**

**సంగారెడ్డి బ్యూరో/పటాన్‌చెరు, జూన్22 ప్రభాతవార్త:** పారిశ్రామిక వాడలో సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేందుకే దాదాపు 200 కోట్ల రూపాయల వ్యయంతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మిస్తున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. గురువారం పటాన్‌చెరులో దాదాపు రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించే సూపర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, స్థానిక ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్, మాజీ సీఎస్ రాజీవ్‌శర్మలతో కలిసి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ బంగారు తెలంగాణలో భాగంగానే ఆరోగ్య తెలంగాణకు కృషి చేస్తూ వైద్య రంగానికి పెద్దపీట వస్తున్నామన్నారు. మంత్రి హరీష్‌రావు సారథ్యంలో వైద్య రంగం పరుగులు పెడుతుందన్నారు. మాజీ సీఎస్, ప్రస్తుత పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ రాజీవ్‌శర్మ కృషితో పటాన్‌చెరులో ఈ ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని, అందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి పటాన్‌చెరు నియోజకవర్గానికి వరాల జల్లు కురిపించారు. నియోజకవర్గంలో ఉన్న మూడు మున్సిపాటీలకు ఒక్కో మున్సిపాలిటీకి 30



బహిరంగ సభకు హాజరైన ప్రజలు

కోట్ల చొప్పున, మూడు డివిజన్లకు ఒక్కో డివిజన్‌కు 10 కోట్ల చొప్పున, నియోజకవర్గ పరిధిలోని 55 గ్రామ పంచాయతీలకు ఒక్కో గ్రామ పంచాయితీకి 15 లక్షల రూపాయల చొప్పున వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. బీహెచ్‌ఎల్, రామచంద్రాపురం పరిధిలో గల రాయసముద్రం చెరువు ఆధునీకరణకు ఇరిగే షన్ నిధుల నుండి వెంటనే చర్యలు చేపట్టాలని మంత్రి హరీష్‌రావును ఆదేశించారు. పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదిస్తే మొదటి శాసన సభ సమావేశాల్లోనే పటాన్‌చెరు నుండి హాయత్‌నగర్ వరకు మెట్రో రైలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో తాను మంత్రిగా పనిచేసినప్పుడు పటాన్‌చెరువులోని ప్రతి గడపకు పాదయాత్ర చేశానని, అప్పుడున్న సమస్యలన్నీ దాదాపుగా పరిష్కరించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా జెడ్పీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మైపాల్‌రెడ్డి, ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, యాదవరెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునితా లక్ష్మారెడ్డి, చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్, టీఎస్‌ఎంఎస్‌ఐడీసీ ఎర్రోళ్ల శ్రీనివాస్, గిడ్డంగుల సంస్థ చైర్మన్, కళాకారుడు సాయిచంద్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పాలనలో తెలంగాణకు అవార్డుల పంట





సభలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు**

**పటాన్‌చెరువు, జూన్ 22, ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణకు అవార్డులే అవార్డులు వచ్చాయని, అన్ని భాగాల్లో మన రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపారని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. గురువారం పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ నియోజకవర్గ పరిధిలోని కొల్లూరులో డబుల్ బెడ్ రూమ్‌లను ప్రారంభించిన అనంతరం పటాన్‌చెరువులో రెండు వందల పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలోని పటాన్‌చెరువు నియోజకవర్గంలో సీఎం కేసీఆర్‌తో కలిసి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ ఆచరిస్తోందని, అనుసరిస్తోందన్నారు. పటాన్‌చెరువులో దాదాపు రూ.200 కోట్లతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను నిర్మిస్తున్నామన్నారు. దీంతో గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. వచ్చే ఏడాదిలోగా ఆసుపత్రి నిర్మాణం చేసి అందుబాటులోకి తీసుకోస్తామని పేర్కొన్నారు. పటాన్‌చెరువులో గల్లీగల్లీ తిరిగిన నాయకుడు సీఎం కేసీఆర్ అని, ఆయనకు 56 ఇంచుల ఛాతి లేదు కానీ, ఎక్కడ ఎవరికీ ఏం కావాలో తెలిసిన నాయకులు అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ తెలంగాణలో పరిస్థితి తారుమూరు అయ్యింది.. మోసపోతే గోసపడతామన్నారు. ఆనాడు కాంగ్రెస్ హయాంలో పటాన్‌చెరువులోని పరిశ్రమలలో పవర్ హాలిడేలు ఉండేవని ఇప్పుడు తెలంగాణ వచ్చిన తర్వాత కరెంట్ కోతలు లేవని మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. పదేళ్ల కాంగ్రెస్ పాలనలో ఎందుకు కరెంటు లేదు.? అని ఆనాడు కాంగ్రెస్ హయాంలో పటాన్‌చెరువులోని పరిశ్రమలలో పవర్ హాలిడేలు ఉండేవని ఇప్పుడు తెలంగాణ వచ్చిన తర్వాత కరెంట్ కోతలు లేవని మంత్రి పేర్కొన్నారు. సంగారెడ్డికి మెడికల్ కాలేజీ ఇస్తామని మాటిచ్చిన సీఎం కేసీఆర్ ఆ హామీని నెరవేర్చారన్నారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాలతో 4 లక్షల ఎకరాలకు నీరు వస్తుందన్నారు. ఎన్ఐఎంజడ్ ప్రాజెక్టును త్వరలోనే పూర్తి చేసి జిల్లా యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. సీఎం కేసీఆర్ చొరవతో 70 శాతం డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరుగుతున్నాయన్నారు. ఒక సంగారెడ్డిలో మాత్రమే 81 శాతం ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే డెలివరీలు అవుతున్నాయని ఉద్ఘాటించారు. మన పిల్లల చదువులకు ఉక్రెయిన్, రష్యాకి పోవాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, జిల్లా ఎస్పి రమణకుమార్, ఎంపిపిలు, జడ్పీటిసిలు, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్లు, కమిషనర్లు, కార్పొరేటర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.





డబుల్ ఇంటి పట్టాను అందచేస్తున్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు

## కొల్లూర్‌లో కేసిఆర్ నగర్‌ను ప్రారంభించిన సిఎం

### -ఇంటి సర్టిఫికెట్లను అందజేసిన కేసిఆర్

**రామచంద్రాపురం, జూన్ 22, ప్రభాతవార్త:** ఆసియాలోనే అతి పెద్దదైన డబుల్ బెడ్ రూం ఇండ్ల సముదాయాన్ని (కేసిఆర్ నగర్) కాలనీని తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గురువారం లాంచనంగా ప్రారంభించారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం రామచంద్రపురం మండలలోని కొల్లూర్‌లో 1489.29 కోట్ల రూపాయలతో అన్ని హంగులతో ఒకే చోట 60వేల మంది నివాసం ఉండేలా నిర్మించిన 15660 డబుల్ బెడ్ రూం ఇండ్ల సముదాయాన్ని కేసిఆర్ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించి 6 మంద లబ్దిదారులకు ఇంటి పట్టా సర్టిఫికెట్లను అందచేశారు. కార్పోరేట్‌కు దీటుగా అన్ని హంగులతో నిర్మించిన ఇండ్ల నిర్మాణంతో ప్రజల ఆనందానికి అవదులు లేకుండా పోయాయి. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పర్యాటన సందర్బంగా సైబరాబాద్ పోలీసులు గట్టి బందోబస్తును నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కల్వకుంట్ల తారక రామారావు, తన్నీరు హరీష్‌రావు, సబిత ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, జిహెచ్‌ఎంసి మేయరన విజయలక్ష్మి, ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్‌రెడ్డి, అరికెపూడి గాంధీ మాధవరావు, కొనింటి మాణిక్‌రావు, మహారెడ్డి భూపాల్‌రెడ్డి, చంటి క్రాంతి కిరణ్, జహీరాబాద్ ఎంపి బిబి పాటిల్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్, డిసిఎంస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ తదితరులు హాజరయ్యారు.

# దశాబ్ది ఉత్సవాల పేరిట రూ.వందల కోట్లు వృధా

### రానున్న ఎన్నికల్లో ప్రజలు ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారు : కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

**మెదక్ మున్సిపాలిటీ, జూన్22 ప్రభాతవార్త:** దశాబ్ధి ఉత్సవాల నిరసన సెగ కార్యక్రమాన్ని పురస్కరించుకొని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక డీసీసీ కార్యాలయం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు నిరసన సెగ ర్యాలీని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ప్రారంభించారు. దశాబ్ధి ఉత్సవాల పేరిట రాష్ట్రం ప్రభుత్వం వందలాది కోట్ల ప్రజా ధనాన్ని వృధా చేస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ధ్వజమెత్తారు. ఎవరి ప్రయోజనాల కోసం ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. దశాబ్ధి ఉత్సవాల్లో వేల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మాట ఏమైందన్నారు. కేజీ టూ పీజీ, ఉచిత విద్య ఊసే లేదని ఆయన ఆరోపించారు. దశాబ్ధి ఉత్సవాల పేరుతో కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని ఖర్చు చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ప్రచారం చేసుకుంటుందని, ఇది పూర్తిగా ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టులాంటిదన్నారు. పన్నుల రూపంలో ప్రజలు కడుతున్న సొమ్ముతో ఈ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సింది పోయి ఇలా ప్రజా ధనాన్ని వృధా చేస్తుందన్నారు. ఒవ వైపు గతంలో ఇచ్చినటువంటి ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చ డంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఫీజ్ రియంబర్స్‌మెంట్, ఇంటికో ఉద్యోగం, నిరుదోనయగ భృతి, పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు, దళిత కుటుంబాలకు మూడు ఎకరాల భూమి, పోడు భూములకు పట్టాలు, రైతు రుణ మాఫీ, ముస్లిం, గిరిజన రిజర్వేషన్లు అన్ని ఉత్తమాటలు చెప్పి ప్రజలను నట్టేట ముంచి మోసం చేశారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెపుతారని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేస్తానని అప్పుల తెలంగాణగా మార్చారని దుయ్యబట్టారు. ప్రజల ఆక్రోశానికి బీఆర్ఎస్ ప్రభుత్వం తలవంచక తప్పదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ నాయకులు సుప్రభాతరావు, మామిళ్ల ఆంజనేయులు, పల్లె రాంచందర్‌గౌడ్, శ్యాంసుందర్, శ్రీమాన్‌రెడ్డి, గూడూరి కృష్ణ, హాఫీజోద్దీన్, రమేష్‌రెడ్డి, శ్రీకాంతప్ప, గూడూరి ఆంజనేయులు, మంగ మోహన్, శంకర్, గోవింద్ నాయక్, చింతల యాదగిరి, లిం గంగౌడ్, అహ్మద్, గోపాల్‌రెడ్డి, ఇస్మాయిల్, సత్యం గౌడ్, నర్సింహాగౌడ్, శివకుమార్, ప్రసాద్‌గౌడ్, ఉదయ్ కుమార్, అనిల్, అక్బర్, చందుగౌడ్, సిద్ధాగౌడ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

# ఇరిగేషన్ శాఖ అధికారిపై సభ్యుల ఆగ్రహం

**-వెల్దుర్తిలో ఆధార్ కేంద్రం ఏర్పాటుకు తీర్మాణం**
**-ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి**

**వెల్దుర్తి, జూన్2 ప్రభాతవార్త:** వర్షా కాలం ప్రారంభమైనప్పటికీ మండల కేంద్రమైన వెల్దుర్తిలోని కుడి చెరువు, దేవతల చెరువుల తూముల నుండి నీరు వృధాగా పోవడం జరుగుతుందని, ఇప్పటి వరకు మరమ్మత్తులు జరపకపోవడంతో ఆయకట్టు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఎంపీటీసీ మోహన్‌రెడ్డితో పాటు ఇతర సభ్యులు ఇరిగేషన్ శాఖ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని మండల సమావేశ మందిరంలో ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా తెలంగాణ అమరువీరులకు శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ మండల సర్వ సభ్య సమావేశానికి వచేనచ అధికారులు పూర్తి సమాచారంతో అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే ప్రజాప్రతినిధులకు





మండల సర్వ సభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి

చెప్పడానికి వీలు కలుగుతుందన్నారు. అనంతరం ఇరిగేషన్ శాఖ ఏఈ కవిత మాట్లాడుతూ మండలానికి నాలుగు చెక్ డ్యాంల కోసం ప్రపోజల్స్ పంపడం జరిగిందన్నారు. కాగా ఎంపీటీసీ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ చెరువుల తూముల నుండి వృధాగా నీరు పోతున్నాయని, గత నాలుగు నెలల క్రితం చెరవు ఆయకట్టు క్రింద వరి నాటు వేసుకున్న రైతులకు తూముల నుండి నీరు వృధాగా పోవడంతో త్రవ్వడం జరిగిందని, అట్టి వాటిని మరమ్మత్తులు చేయలేక అలాగే ఉన్నాయన్నారు. వర్షాకాలం ప్రారంభమైన ఇరిగేషన్ అధికారులు ఏం చేస్తున్నారని, వర్షాలు కరిస్తే నీరు వృధాగా పోతుందని ఏఈపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను వేరే శాఖ నుండి వచ్చానని, ఇరిగేషన్ శాఖపై అవగాహన లేదని, గత మార్చి నెలలో జాయిన్ అయ్యాయని ఇరిగేషన్ ఏఈ బదులిచ్చారు. దీంతో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులు తమ శాఖలపై అవగాహన కలిగి ఉండాలని, ఇలా అయితే ప్రజలు నష్టపోతారన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఆధార్ కేంద్రం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అందకు ఆధార్ సెంటర్‌ను వెల్దుర్తిలో ఏర్పాటు చేయాలని తహాశీల్దార్ నాగవర్ధన్ అన్నారు. దీనికి ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి స్పందిస్తూ ఆధార్ సెంటర్ కోసం తీర్మాణం చేస్తామన్నారు. అలాగే వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ, కౌడిపల్లి డివిజన్ ఆత్మ కమిటీ అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, తహశీల్దార్ నాగవర్ధన్, మాలతి, వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని

## మరోసారి ఆశీర్వదించండి

**- సభ ముఖంగా తెలిపిన సీఎం కేసీఆర్**
**- ఆనందోత్సవంలో బీఆర్ఎస్ శ్రేణులు**



సభలో మాట్లాడుతున్న సీఎం పక్కన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరువు, జూన్ 22, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరువు నియోజకవర్గంలో గురువారం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కొల్లూరు డబుల్ బెడ్ రూమ్‌ల సముదాయాన్ని ప్రారంభించారు. అనంతరం 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని కోసం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ పటాన్‌చెరువు నియోజకవర్గం స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి హయాంలో అభివృద్ధిలో ఎంతగానో దూసుకుపోతుందన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని మూడోసారి కూడా ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని సభ ముఖంగా తెలిపారు. వెంటనే బీఆర్ఎస్ శ్రేణులు ఆనందోత్సవాల మధ్య చప్పట్లతో, కేకలతో హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని ఆశీర్వదించాలని అనడంతో ఎమ్మెల్యే చిరునవ్వుతో రెండు చేతులు జోడించి విజయ సంకేతం చూపించారు.

# సిఎం కెసిఆర్ తొమ్మిదేళ్ళలో ఒరబెట్టిందేమీలేదు

## ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం : జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న తూంకుంట నర్సా రెడ్డి

**గజ్వేల్, జూన్ 22 (ప్రభాతవార్త):** ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వంపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సా రెడ్డి, అసెంబ్లీ ఇన్‌ఛార్జి ప్రమోద్‌లు అన్నారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సా రెడ్డి ఆధ్వర్యంలో కోటమైసమ్మ దేవాలయం నుండి ఇందిరాపార్కు చౌరస్తా మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీఓకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తొమ్మిది సంవత్సరాల పాలనలో ఒరగబెట్టింది ఏమీలేదన్నారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజా ధనం దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేదలకు 5వేల డబుల్ బెడ్‌రూం ఇళ్ళు కట్టిస్తామని చెప్పిన కెసిఆర్ రెండుసార్లు ముఖ్యమంత్రి అయినా ఏ ఒక్కరికి డబుల్ బెడ్‌రూం ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రంలో సుమారు 3 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని, ఉద్యోగావకాశాలు లేక రోడ్లపై తిరుగుతున్నారని, ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించకపోవడం సిగ్గుచేటన్నారు. సిఎం కెసిఆర్ నియంత పాలనకు ప్రజలు చరమగీతం పాడుతారని హెచ్చరించారు. అధికార పార్టీ కార్యకర్తలకు నిధులు అప్పనంగా పంచడం, బడుల కన్నా బార్లు ఎక్కువగా ఉన్నాయని విమర్శించారు. ధరణి మోసాలతో కార్పోరేట్ భూస్వాములకు డబ్బులు పంచడానికి పాల్పడుతున్నారని హెచ్చరించారు. ధరణిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నేత నాగరాజు, కుకునూర్‌పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా బిసిసెల్ ఉపాధ్యక్షుడు గుంటుకు శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, నాయకులు క్యాసారం బాబా, డాక్టర్ వాహెద్, సాయి, ప్రేమ్‌కుమార్, కరుణాకర్, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**కీసర, జూన్22, ప్రభాతవార్త:** ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని నాగారం 9వ వార్డు కౌన్సిలర్ కొమిరెల్లి అనిత సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం 9వ వార్డులోని ఎస్వీనగర్ కాలనీ రోడ్డు నెంబర్ 7లో శ్రీ అభయాంజనేయ సాయి దేవాలయ ఆవరణలో పేదలకు ఉచితంగా దంత వైద్య సేవలు అందించడం హర్షనీయమని పేర్కొన్నారు. ఇట్టి వైద్య శిబిరంలో సుమారు 50 మందికి వైద్య పరీక్షలు చేసి తగిన సలహాలు సూచనలు అందించడం జరిగిందన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం ప్రతి నెల రెండవ గురువారం ఈ ఆలయ ఆవరణలో నిర్వహించడం జరుగుతుందన్నారు. వారి ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు మహంకాళి, సాయి, బాలు, కాలనీ వాసులు మహంకాళి, యాదగిరి చారీ, అన్నం బిక్షపతి, కొత్త గోపాల్‌రెడ్డి, చెండి శ్రీనివాస్, హరిక్రిష్ణ చార్యులు, బూర వినోద్, యాదయ్య పాల్గొన్నారు.

## బిజెపి పథకాల ఇంటింటి ప్రచారం

**మేడ్చల్, జూన్ 22, ప్రభాతవార్త :** బిజెపి మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో బాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలు, చేపట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటి ప్రచారం నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు సరస్వతి, హంసరాణి, బూత్ అధ్యక్షులు వెంకట్, అర్జున్, నాయకులు మహేష్, రవీందన్‌గౌడ్, సురేందర్, నవీన్, విజయ్, నవనీత, రాజు, ప్రభాకర్, మల్లేష్, శ్రీనివాస్‌గౌడ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు. అదే విదంగా మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట, శ్రీరంగరం, మునీరాబాద్ గ్రామంలో నిర్వహించారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం : ఎమ్మెల్యే

**చిన్నశంకరంపేట, జూన్ 22, ప్రభాతవార్త:** అపదలో ఉన్న వారికి సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధి వివిధ గ్రామాలకు చెందిన 25 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించారు. పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో భారాస పార్టీ మండల అధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చేది బిజెపి ప్రభుత్వమే : మల్లారెడ్డ

చిన్నశంకరంపేట, జూన్ 22, ప్రభాతవార్త: రాష్ట్రంలో వచ్చేది తెలంగాణ ప్రభుత్వమే అని భాజాపా కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధి సూరారం గ్రామంలో ప్రధాని మోదీ రాష్ట్రానికి ఇచ్చిన నిధులు, పథకాల వివరాల కరపత్రాలను ఇంటింటికి తిరిగి గ్రామస్థులకు అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, శ్రీనివాస్, అనిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**చిన్నశంకరంపేట, జూన్ 22, ప్రభాతవార్త:** నేడు మండల పరిధలోని పలు గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్తు శాఖ ఏఈ సతిష్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. చిన్నశంకరంపేటలోని 132 కేవి ఉప కేంద్రం మరమ్మత్తుల పనులు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. చిన్నశంకరంపేట పట్టణంతో పాటు సూరారం, దర్పల్లి, మడూర్, శాలిపేట గ్రామాలలో ఉదయం 6 నుండి సాయంత్రం 9 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిచిపోతుందని విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని ఆయన కోరారు.

## మధ్యప్రదేశ్‌లో ఐటి ఉద్యోగి మృతి

**చిన్నశంకరంపేట, జూన్ 22, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట పట్టణానికి చెందిన ఐటి ఉద్యోగి వెంకటేశం మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరంలో గురువారం మృతి చెందినట్లు వారి కుటుంబసభ్యులు తెలిపారు. పట్టణానికి చెందిన ఆకుల విజయలక్ష్మి, కృష్ణల కుమారుడు వెంకటేశ(26) డీల్లిలోని ఓ ఐటి పరిశ్రమలో కోన్ని సంవత్సరాలుగా ఉద్యోగం చేస్తున్నాడు. పరిశ్రమ పని నిమిత్తం ఈ నెల 14న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ నగరానికి వెళ్లగా 19న తీవ్ర అస్వస్థతకు గురికావడంతో అక్కడ ఉన్న వారు ఆసుపత్రికి తీసుకెళ్లి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. చికిత్స అనంతరం వెంకటేశం కుటుంబసభ్యులు స్వగ్రామానికి తిసుకోస్తుండగా మార్గమద్యలోనే మృతి చెందాడు. చెతికొచ్చిన కుమారుడు మృతి చెందడంతో కుటుంబసభ్యులు రోదనలు మిన్నంటాయి.

## అమరుల త్యాగాలు శాశ్వతంగా చరిత్రలో ఉంటాయి

**చిన్నశంకరంపేట, జూన్ 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులు చేసిన త్యాగాలు శాశ్వతంగా చరిత్రలో నిలిచిఉంటాయని ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి అన్నారు. గురువారం దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా చిన్నశంకరంపేటలోని అమరవీరుల స్థూపం వద్ద నివాళ్ళు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. 14 సంవత్సరాల పాటు సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరిగిన ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గోన్నారని, వారి సహాకారంతో సీఎం కేసీఆర్ తెలంగాణ ఉద్యమ వేడిని రగిలించి తెలంగాణ సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్పంచి రాజిరెడ్డి, నాయకులు గంగానరెందర్, రంగారావు, సిద్దిరాంలు, రమేష్‌గౌడ్, శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

## ప్రజల గుండెల్లో సిఎం కెసిఆర్ : వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, జూన్ 22 (ప్రభాతవార్త):** గజ్వేల్ అభివృద్ధి గురించి బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటని, గతంలో ఎన్నడూ లేనివిధంగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీని అభివృద్ధి చేసిన ఘనత సిఎం కెసిఆర్‌దే అని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలోని సిఎం మినీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి నేతలు అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేకపోతున్నారని, తొమ్మిది సంవత్సరాల కాలంలో కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా అభివృద్ధి, సంక్షేమం ఎక్కడ ఆపలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకపోతే రేవంత్‌రెడ్డికి, బండి సంజయ్‌కి రాష్ట్ర అధ్యక్ష పదవులు దక్కేవా అని అన్నారు. కెసిఆర్ సారథ్యంలో 33 జిల్లాలు ఏర్పాటుచేసి అందరికి నాయకత్వం అందించిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎవరి బిక్ష వల్ల వచ్చింది కాదని, సిఎం కెసిఆర్ చేపట్టిన ఆమరణ దీక్షతో రాష్ట్రం వచ్చిందన్నారు. గజ్వేల్ నియోజకవర్గ పరిధిలో 70 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఇప్పటి వరకు 30 లక్షల క్వింటాళ్ళ వడ్లను కొనుగోలు చేశామన్నారు. రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు ప్రతిపక్షాలకు లేదని అన్నారు. ఈ సమావేశంలో ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, రజితగౌడ్, చందు తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో ఒలంపిక్ డే రన్ విజయవంతం

**గజ్వేల్ టౌన్, జూన్ 22 (ప్రభాతవార్త):** గజ్వేల్ స్పోర్ట్స్ హబ్ పిఈటిల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు శివ, వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజు, హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు రంజిత్, కరాటే అసోసియేషన్ సభ్యుడు నరేష్, క్రికెట్ అసోసియేషన్ సభ్యుడు జిలానిల ఆధ్వర్యంలో గురువారం 37వ ఒలంపిక్ డే రన్ స్థానిక ప్రజ్ఞా గార్డెన్ నుండి మహతి ఆడిటోరియం వరకు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జెడ్‌పిటిసి మల్లేశంలు ఒలంపిక్ డే రన్ జ్యోతి ప్రజ్వలన చేసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ టీషర్ట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, ఐవిఎఫ్ సిద్దిపేట జిల్లా యూత్ అధ్యక్షుడు ఎన్‌సి.సంతోష్, ఏఎంసి డైరెక్టర్ మతీన్, యువజన సంఘాల అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింలు, వివిధ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల కోసం పార్టీ ప్రచార చేపడుతుంది

### డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు

**సిద్దిపేట రూరల్, జూన్ 22, ప్రభాతవార్త :** దశాబ్ది ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ సర్కారు నిధులు ఖర్చు చేస్తూ వచ్చే ఎన్నికల కోసం పార్టీ ప్రచార కార్యక్రమాలు చేపడుతుందని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ ఆరోపించారు. గురువారం టిపిసిసి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని డాక్టర్ బి.అర్.అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ సర్కారు ప్రజా ధనాన్ని పూర్తిగా దుర్వినియోగం చేస్తూ ప్రజా సమస్యలను గాలికివదిలేసిందన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. కెసిఆర్ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయమే జరుగుతుందన్నారు. కెసిఆర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మీసం మహేందర్ యాదవ్, కల్లూరి నర్సయ్య, ఉడుత జయంత్, గణేష్, గుండుకాడి నరేష్, మీసం చిన్న మహేందర్, ఉడుత జయంత్, బాబు అజయ్, రాజమల్లు, కమలాకర్, రమేష్, ఎల్లయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీకి ఇద్దరు నేతల రాజీనామా

**ఘట్‌కేసర్, జూన్ 22, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ నాయకులు ఇద్దరు తమ పదవులకు రాజీనామా చేశారు. మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి గోరకంటి రవీందర్, బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గాజుల వీరేందర్‌యాదవ్‌లు పార్టీ క్రీయాశీలక సభ్య త్వాలకు, తమ పదవులకు రాజీనామా చేశారు. ఈమేరకు ఇరువురు నాయకులు ఘట్‌కేసర్ ప్రెస్‌క్లబ్‌లో తమ రాజీనామా పత్రాలను పత్రికా విలేకరులకు ఇచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి రైల్వేవంతెన నిర్మాణంపై నిర్లక్ష్యం చేయడం, బాలాజీనగర్ దేవాదాయభూముల స్థలాలను క్రమబద్దీకరణ చేస్తామని హామీ ఇచ్చి విస్మరించారని వారు పేర్కొన్నారు. అధికార బీఆర్ఎస్‌పార్టీలో ఉన్నప్పటికి పనులు కావడం లేదని రైల్వేగేటు అవతల ఉన్న కాలనీల ప్రజలు వంతెన పూర్తి కాక, ఇళ్ల రెగ్యులరైజేషన్ చేయక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైల్వేవంతెన నిర్వాసితులకు నష్ట పరిహారం ఇవ్వడంలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని బాధితులు ఆవేదన చెందుతున్నారని రవీందర్, వీరేందర్‌లు పేర్కొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం..నిందితుల అరెస్ట్

**ఘట్‌కేసర్, జూన్ 22, ప్రభాతవార్త:** ఓమైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన ఓబాలుడిని అతనికి సహకరించిన మరో ఇద్దరు మైనర్ బాలులను అరెస్ట్ చేసినట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.మహేందర్‌రెడ్డి తెలిపారు. నాగారం మునిసపల్ రాంపల్లికి చెందిన మైనర్ బాలిక ఘట్‌కేసర్‌లోని బ్యాంగిల్ స్టోర్‌లో పనిచేస్తుండేదని, ఘట్‌కేసర్‌కు చెందిన ఓ మైనర్ బాలుడు బాలిక వెంట పడి ప్రేమిస్తున్నానని పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి లోబరచుకున్నాడు. తనను ఇష్టపడేలా చేసుకొని ఘట్‌కేసర్ బాలాజీనగర్‌లోని తన స్నేహితుని ఇంటిపైన గదిలో బాలికపై అత్యాచారం చేశాడు. ఈమేరకు బాధిత బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని గురువారం అత్యాచారం చేసిన బాలుడు అతనికి సహకరించిన ఇద్దరు మైనర్ బాలులను అదుపులోకి తీసుకొని విచారణ నిమిత్తం నగరంలోని జైవెనైల్‌హోమ్‌కు తరలించినట్లు తెలిపారు. ఫోక్సో చట్టం ప్రకారం కేసు దర్యాప్తు జరుపుతునా న్నమని సీఐ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు.

## పేకాట శిబిరంపై దాడి..ముగ్గురు అరెస్ట్

**ఘట్‌కేసర్, జూన్ 22, ప్రభాతవార్త:** పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి రూ.14,580లు స్వాధీనం చేసుకున్నామని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ బాలాజీనగర్‌లోని జగదాంబ థియేటర్ దగ్గర ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బంది మహిపాల్, నవీన్‌లతో వెళ్లి తనిఖీలు చేశారు. పాత ఇంట్లో ముగ్గురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.14,580 నగదు, రెండు సెట్ల ప్లేయింగ్‌కార్డులు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఘట్‌కేసర్ బాలాజీనగర్‌కు చెందిన అంబటి కృష్ణ (49), మేడిపల్లికి చెందిన కొత్తకొండ సుధాకర్‌రెడ్డి (43), ఘట్‌కేసర్‌కు చెందిన చల్లా సుందర్‌రావు (40)లను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

## మహిళ మిస్సింగ్

**శంకర్‌పల్లి, జూన్ 22 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మండల పరిధిలోని ఎల్వర్తి గ్రామానికి చెందిన బిజిలి నవీన్‌కుమార్ భార్య ఏరుకల నందిని (19) ఏడు నెలల గర్భవతి. కాగా ఈమె గురువారం ఉదయం 7 గంటల సమయంలో ఇంటి నుంచి కనబడకుండా పోయింది. శంకర్‌పల్లి ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం నవీన్‌కుమార్‌తో పది నెలల కిందట నందిని ప్రేమ వివాహం జరిగింది. ఆమె ఇంటి నుంచి కనబడకుండా పోవడంతో భర్త నవీన్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## గృహాలక్ష్మీ పథకంతో గూడులేని పేదలకు ఒరిగేదేమిలేదు

### సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరయ్య



విలేకరులతో మాట్లాడుతున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, జూన్ 22, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ లక్ష్మీ పథకంతో గూడు లేని నిరుపేదలకు ఒరిగేదేమిలేదని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రజా సంఘాల పోరాట ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ వీరయ్య అన్నారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇండ్ల సాధనకై జూన్ 18న ప్రారంభమైన బస్సు యాత్ర గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. రాష్ట్రంలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలు ఎందరో ఉన్నారని వారికి ఇంటి నిర్మాణాలు చేపట్టాలన్నారు. పేదలు ఇంటి నిర్మాణం చేపట్టుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం గృహ లక్ష్మీ పథకం కింద రూ. 3 లక్షలకు బదులు రూ.5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు చెల్లించాలన్నారు. రాష్ట్రంలో పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, రియల్ వ్యాపారులు అధికారులతో కుమ్మక్కై ప్రభుత్వ భూములను కాజేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ భూములను కబ్జాలు చేస్తున్న వారిపై కఠినంగా వ్యవహారించాలన్నారు. గూడు లేని నిరుపేదలకు వంద గజాల స్థలం కేటాయించాలన్నారు. పదవి విరమణ పొందిన ఎంపిడిఓ రామకృష్ణయ్య హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. రామకృష్ణయ్య హత్య వేనుక ప్రజాప్రతినిధులు హస్తం ఉందని తమకు సమాచారం అందిందన్నారు. హత్య కేసును సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించి నిందితులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని చేపట్టిన బస్సు యాత్ర ఈనెల 27న రంగారెడ్డి జిల్లాలో ముగిస్తుందన్నారు. బస్సు యాత్ర ముగింపులోపు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యల పరిష్కారానికి మార్గం చూపాలని లేనియెడల అదేరోజు పోరాట కార్యచరణ ప్రకటిస్తామన్నారు. సమావేశంలో పార్టీ, రైతు సంఘం, డివైఎఫ్ఐ, నాయకులు మల్లు లక్ష్మీ, పద్మ, స్కైలాబ్, రమేష్, వెంకటేష్, అనంద్, శోభన్ నాయక్, మల్లారెడ్డి, దాసరి కళావతి, గోపాలస్వామి, శశిధర్, రవికుమార్, నవీన, ఎల్లయ్య పాల్గొన్నారు.

# ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**షాద్‌నగర్, జూన్ 22, (ప్రభాతవార్త) :** దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం షాద్‌నగరన మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ నరేందర్ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సభకు స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ హారయ్యారు. అనంతరం అమర వీరులకు నివాళులర్పిస్తు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ అలుపెరుగని పోరాటం, అమరవీరుల త్యాగఫలం... అన్ని వర్గాల ఉద్యమ స్ఫూర్తి తెలంగాణ సాధనలో అత్యంత కీలకమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ నటరాజన్, మాజీ ఛైర్మన్ విశ్వం, కమీషనర్ వెంకన్న, కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఫరూఖ్‌నగర్ మండలంలో..**

తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరువీరుల త్యాగాలు మరువలేనివని ఫరూఖ్‌నగర్ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు తెలంగాణ రాష్ట్ర అమరవీరుల దినోత్సవాన్ని ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని బూర్గుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫరూఖ్‌నగర్ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మౌనికహరికృష్ణగౌడ్, బూర్గుల సర్పంచి అరుణ శివ కుమార్, మాజీ ఎంపీటీసీ పోచయ్య, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు సంతోష్‌కుమార్‌గౌడ్,, సింగల్ విండో డైరెక్టర్ చక్కటి ప్రభాకర్‌యాదవ్, నాయకులు చిన్నయ్య గారి ఎల్లయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయప్రధ, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**చేవెళ్ల మండలంలో..**

**చేవెళ్ల, జూన్ 22, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను చీరస్మరణీయమని చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల గ్రామ పంచాయతీ కార్యాలయం అమరవీరుల స్తూపం చిత్రపటానికి పూలమాలలు వెసినివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగి యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ టెకులపల్లి శ్రీనివాస్ యాదవ్, వార్డు మెంబర్‌లు మల్లేష్, మల్గారిమల్లారెడ్డి, శ్రీనివాస్, పాటి దామోదర్‌రెడ్డి, యూత కాంగ్రేస్ అద్యక్షుడు మద్దెల శ్రీనివాస్, సుశాంత్, పంచాయతీ కార్యదర్శి వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

**ఇబ్రహీంపట్నం మండలంలో...**

**ఇబ్రహీంపట్నం, జూన్ 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా అమరవీరుల సంస్కరణ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి హజరై అమరవీరుల స్తూపానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు నివాలులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణత్యాగం చేసిన మండల పరిధిలోని ఉప్పరిగూడకు చెందిన కీర్తిశేషులు తిరుమలేష్ కుటుంబ సభ్యులు వీరమణిని సన్మానించారు. అనంతరం ఎంపిపి కృపేష్ అధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించి పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపిపి ప్రతాప్‌రెడ్డి, వ్యవసాయ మర్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, ఎంపిడిఓ క్రాంతికిరణ్, వివిద గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

**శంషాబాద్ మండలంలో**

**శంషాబాద్ జూన్22, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను తృణప్రాయంగా భావించి అమరులైన వారి పేర్లు చరిత్రలో నిలిచి ఉంటాయని శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం అమరవీరుల సంస్మారణ దినోత్సవాన్ని శంషాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ భోగేశ్వర్లు, కౌన్సిలర్లు పగడాల లక్ష్మీ శ్రీనివాస్ గౌడ్, అజయ్, శ్రీకాంత్ యాదవ్, కుమార్ పుష్పలత, బుచ్చిరెడ్డి, బండి భాగ్యలక్ష్మి, శ్రీకాంత్ యాదవ్, అమృతా రెడ్డి, మేకల వెంకటేష్ ముదిరాజ్, బద్రు నాయక్, కోఆప్షన్ సభ్యులు అస్లాం ఖాదిరి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తోకల మురళీ కృష్ణ, పోతుగంటి దయానంద్, బండి శ్రీకాంత్ యాదవ్, పగడాల శ్రీనివాస్ గౌడ్, పాల్గొన్నారు.

**కడ్తాల్ మండలంలో..**

**కడ్తాల్, జూన్ 22 ప్రభాతవార్త :** ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు తొలిదశ మలిదశ అమరుల త్యాగాలు అనిర్వచనీయమని వారి కీర్తి నిలిచిపోతుందని కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి (ఎల్ఎన్ రెడ్డి) అన్నారు. ప్రాణాలను సైతం లెక్క చేయకుండా తెలంగాణ పోరాటంలో అసువులు బాసిన అమరవీరులకు కడ్తాల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్, పాలకవర్గం, మహిళలు, ఉద్యమకారులు కొవ్వొత్తులు వెలిగించి అమరవీరుల చిత్రపటం వద్ద నివాళులర్పించి మౌనం పాటించారు. కార్యక్రమంలో ఉద్యమకారులు లక్ష్మణచారి, శ్రీకాంత్, శ్రీశైలం, శ్రీనివాస్, వెంకటేష్, రాఘవేందర్, కృష్ణ, శివలింగం, రాజు, బాలకృష్ణ, సత్యనారాయణ, శ్రీను, మహేష్, ఉపసర్పంచ్ రామకృష్ణ, వార్డు సభ్యులు నరెందర్‌రెడ్డి, మల్లయ్య, బిక్షపతి, కేశని మహేష్, దోనాదుల మహేష్, అశోక్, జంగమ్మ రామచంద్రయ్య, డిఆర్‌డిఏ ఎపిడి జంగారెడ్డి, ఐకెపి ఎపిఎం రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, మహిళా సమైక్య అధ్యక్షురాలు జంగమ్మ, లావణ్య, శైలజ, వనిత పాల్గొన్నారు.

**జిల్లెడు చౌదరిగూడ మండలంలో..**

**జిల్లెడు చౌదరిగూడ, జూన్ 22,(ప్రభాతవార్త):** ప్రత్యేక తెలంగాణ సాధనలో అమరులైన వారి త్యాగాలు మరువలేనివని ఎంపిడిఓ మహేష్‌బాబు అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి యాదమ్మ ఆధ్యక్షతన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరుల స్తూపం చిత్రం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ ప్రవలిక, టెక్నికల్ అసిస్టెంట్లు వినోద్‌కుమార్, లక్ష్మారెడ్డి, దేవోజి, కో ఆప్షన్ మెంబర్ కోనెరు నర్సింగరావు, పీఎసి ఎస్ డైరెక్టర్ జబ్బార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హాఫీజ్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

**మొయినాబాద్ మండలంలో..**

**మొయినాబాద్, జూన్ 22 ప్రభాతవార్త:** అమరుల త్యాగాలు, కెసిఆర్ నిబద్ధతతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని వికారాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.శ్రీనివాస్ శర్మ అన్నారు. వికారాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం అమరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉదయం అసెంబ్లీ ముగిసిన అనంతరం అమర వీరుల సేవలను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, లెక్చరర్లు, తదితరులు పాల్గొన్నారు. చివరిగా జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ముగించారు.

**గురుకుల బాలికల పాఠశాలలో :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలకల పాఠశాల, కళాశాలలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు చివరి రోజు గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మానవహారం, యోగ, అమరవీరులకు నివాళి అర్పించారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా వచ్చిన ఎత్బార్‌పల్లి సర్పంచ్ నవనీత రాజు, పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, ఉపాధ్యాయ బృందం జ్యోతి ప్రజ్వలతో దశాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి, సంస్కృతి, భాస, యాసకు సంబంధించిన అంశాలను నాటికలు, నృత్యరూపకంలో ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ రమాదేవి మాట్లాడుతూ ఎందరో అమరుల త్యాగాల ఫలితమే ఈ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

**కొత్తూర్ మండలంలో..**

**కొత్తూర్, జూన్ 22, ప్రభాతవార్త :** అమరుల సంస్మరణ కొత్తూర్ మండల పరిషత్‌లో కార్యక్రమంలో జరిగిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీటీసీ శ్రీలతసత్యనారాయణ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో శరత్‌చంద్రబాబు, తహసీల్దార్ రాములు, ఎంపీటీసీలు రవీందర్‌రెడ్డి, ప్రసన్ననాగారాజు చారి, సర్పంచులు సత్తయ్య, అజయ్‌నాయక్ ఉన్నారు.

**కీసర మండలంలో...**

**కీసర, జన్22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం కోసం అమరులు చేసిన త్యాగాలను మరువలేమని సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం గోధుమకుంట గ్రామపంచాయతీ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్బంగా అమరుల సంస్మరణ దినోత్సవం సందర్బంగా అమరుల త్యాగాలను స్మరించుకుంటు రెండు నిమిషాలు మౌనం పాటించి, తెలంగాణ ఉద్యమలో పాల్గొన్న ఉద్యమకారులను గౌరవ ప్రదంగా సన్మానించారు. అనంతరం టిపిఎస్ క్రిష్ణనగర్ కాలనీలో ఫేస్ 2లో ఎంపి ల్యాండ్స్ నిధులు 5 లక్షలతో కమ్యూనిటీ హల్ నిర్మాణము, టిపిఎస్ క్రిష్ణనగర్ కాలనీలో ఫేస్ 3లో 2 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సురేష్‌రెడ్డి, ఉపసర్పంచ్ సోమని ఆంజనేయులు, ఎంపిటిసి మంచాల కిరణ్ జ్యోతి, వార్డు సభ్యులు పుట్ట బాలరాజుగౌడ్, సామల ప్రేమ్‌నాథ్‌రెడ్డి, చీర శేఖర్ కురుమ, చీర రజిత శ్రీ మహేష్, తాండూరి సంధ్య దశరథగౌడ్, నాచారం పద్మ యాదగిరి గౌడ్, మంచాల స్వరూప పెంటయ్య, జంగం శివయాదవ్ పాల్గొన్నారు.

**శామీర్‌పేట మండలంలో...**

**శామీర్‌పేట, జూన్ 22, ప్రభాతవార్త :** తెలంగాణ సాధనలో అమరుల త్యాగాలు గొప్పవని శామీర్‌పేట మండల పరిషత్ అధ్యక్షురాలు డి.ఎల్లుబాయిబాబు పేర్కొన్నారు. గురువారం శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన ప్రత్యేక సర్వసభ్య సమావేశం జరిగింది. దీనిలో ప్రజాప్రతినిధులు, అధికారులు తెలంగాణ అమరులకు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఆ తరువాత అమరులకు సంస్మరణ తీర్మాణాలు ప్రజాప్రతినిధులు చేశారు. ఈ సందర్భంగ ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాదన కోసం ఎంతో మంది ప్రాణాలు అర్పించి అమరులుగా నిలిచారని వారి సేవలు చిరస్మరణీయమని అన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు తెలంగాణ సాధన కోసం చేసిన తొలిదశ, మలిదశ ఉద్యమాలను, పోరాటాలను, అమరుల త్యాగాలను స్మరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారిలో శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబుతో పాటు వైస్‌ఎంపిపి సుజాత, ఎంపిడిఓ జి.వాణి, ఎంపిటిసిలు ఎస్.ఇందిర, కె.అశోక్, ఎ.ఇందిర, ఎం.మౌనిక, ఎంపిఓ మంగతాయారు, ఎఓ రమేష్, ఎంఇఓ వసంతకుమారి, ఎపిఎం సురేశ్‌రెడ్డి, ఎఇ వైశంపాయి, ఆరోగ్యకేంద్రం సూపర్‌వైజర్, పలువురు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో..**

తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ అమరులకు రెండు నిమిషాల పాటు చైర్మన్ కె.రాజేశ్వర్ రావు, వైస్‌చైర్మన్, కౌన్సిలర్లు, కోఆప్షన్‌సభ్యులు, కమిషనర్, పలువురు అధికారులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులు అర్పించారు.

అమరుల సేవల ను గుర్తిస్తూ స్మరిస్తూ జ్యోతి వెలిగించి వారి సేవలను కొనియాడారు. మున్సిపల్ ప్రత్యేక సమావేశంలో ప్రజాప్రతినిధులు పాల్గొని అమరుల సంస్మరణ తీర్మాణం చేశారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగాలు చేసిన వారి కృషి ఫలితమే ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అని చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు పేర్కొన్నారు. అమరుల త్యాగాలను స్మరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, వైస్‌చైర్మన్ పి.వాణీవీరారెడ్డి, కమిషనర్ జైతురామ్ నాయక్, పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్‌సభ్యులు, తదిత రులు పాల్గొన్నారు.

**మేడ్చల్ మండలంలో**

**మేడ్చల్, జూన్ 22, ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలో తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి రజితా రాజమల్లారెడ్డి అధ్యక్షతన అమరవీరుల స్తూమానికి పూలమాలలు సమర్పించి శ్రద్దాంజలీ ఘటించి రెండు నిమిషాల మౌనం పాటించారు.



అమరవీరుల స్థూపం వద్ద నివాళ్ళు అర్పిస్తున్న ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి,మదన్‌రెడ్డి,తదితరులు

## అమరుల త్యాగఫలమే ప్రత్యేక తెలంగాణ

### ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి,మదన్‌రెడ్డి

**చిన్నశంకరంపేట,జూన్ 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగం మరువలేనిదని ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిలు అన్నారు. గురువారం దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా చిన్నశంకరంపేటలోని అమరవీరుల స్థూపం వద్ద జడ్పీ చైర్‌పర్సన్ హేమలతగౌడ్‌తో కలిసి నివాళ్ళు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అమరుల త్యాగఫలం అని, అనేక మంది ఉద్యమకారులు చేసిన ఫలితంగానే రాష్ట్రం ఏర్పడిందని, వారి ఆశయ సాధనకు ఐకమత్యంతో అందరం కృషి చేయాలన్నారు. జిల్లా పాలనాధికారి రాజర్షి షా, అదనపు పాలనాధికారి ప్రతిమాసింగ్, యాదగిరి, ఎస్పీ రోహిణి ప్రియదర్శిణి, తూప్రాన్ డీఎస్పీ యాదగిరి, సిఐ లక్ష్మీబాబు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్, తహసీల్దార్ మహెందర్‌గౌడ్, ఎంపీడీవో ప్రవీణ్,భారాస పార్టీ మండల అధ్యక్షుడు రాజు పాల్గొన్నారు.

## గుమ్మడిదల మండలాభివృద్ధికి కృషి చేయాలి



సీఎం కేసీఆర్‌కు మండల సమస్యలను వివరిస్తున్న ఎంపిపి ప్రవీణ

**గుమ్మడిదల, జూన్ 22, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి, మోడల్ స్కూల్ ఐటిఐ, జూనియర్ కళాశాల, రైతుల కోసం గిడ్డంగులతో పాటు వివిధ అభివృద్ధి పనుల మం జూరుకు కృషి చేయాలని సీఎం కేసీఆర్‌ను ఎంపిపి సద్ది ప్రవీణ విజయభాస్కర్‌రెడ్డి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డితో కలిసి గురువారం పటాన్‌చెరువులో 200 పడకల ఆస్పత్రికి శంకుస్థాపనకు విచ్చేసిన సభలో సీఎం కేసీఆర్ విన్నవించారు. ఈ సందర్భంగా ఎంపిపి సద్ది ప్రవీణా మాట్లాడుతూ గుమ్మ డిదలను నూతన మండలంగా ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. మండలానికి కావాల్సిన వసతులతో సీఎంకు తెలియజేయడం జరిగిందన్నారు. దీంతో సీఎం సాను కూలంగా స్పందిస్తూ త్వరలో ఆదేశాలు జారీ చేస్తానని హామీనిచ్చినట్లు ఎంపిపి సద్ది ప్రవీణ విజయ భాస్కర్‌రెడ్డిలు తెలిపారు. నియోజకవర్గం, మండల, గ్రామాల, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

## దత్తగిరి ఆశ్రమంలో తాండూర్ ఎమ్మెల్యే పూజలు



తాండూర్ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

**ఝరాసంగం, జూన్ 22, ప్రభాతవార్త** ఆధ్యాత్మిక కేంద్రాం విరాజిల్లుతున్న మండలంలోని బర్దీపూర్ గ్రామంలోని దత్తగిరి ఆశ్రమాన్ని గురువారం వికారాబాద్ జిల్లా తాండూర్ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి దర్శించు కున్నారు. ఆశ్రమానికి చేరుకున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని ఆశ్రమ మర్యా దలతో అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలుకగా ఆశ్రమం లోని జ్యోతిర్లింగాలకు మహారుద్రాభిషేకం, మంగళ హారతి పూజా కార్య క్రమాలు నిర్వహించారు. దత్తాత్రేయ, శ్రీ అనసూయ, అత్రి మహాముని, పంచ వృక్షాలను దర్శించుకున్నారు. ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామణి అవతూత గిరి మహారాజ్ (అప్పగారు), డాక్టర్ మహంత్ సిద్ధేశ్వర స్వామి పూలమాలలతో సన్మానించి ఆశీర్వచనాలు చేసి జ్ఞాపికనలు అందించి తీర్ధ ప్రసాదాలు అందించారు.

## అనర్హుల పేర్లను తొలగించాలి : ఎల్లయ్య

**గజ్వేల్, జూన్ 22 (ప్రభాతవార్త):** డబుల్ బెడ్‌రూం ఇళ్ళను అర్హులకు అందించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. గురువారం గజ్వేల్ పట్టణంలోని ఐటిసి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఆర్డీఓ విజయేందర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులను డ్రా తీసి ఎంపిక చేశారని, అందులో అనర్హులు ఎక్కువగా ఉన్నారని, వారి పేర్లను తొలగించి అర్హులకు అందించాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ళ సాధన కమిటీ ఆధ్వర్యంలో అర్హులకు డబుల్ బెడ్‌రూం ఇళ్ళు వచ్చేంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ళ సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం

**నర్సాపూర్, జూన్ 22.ప్రభాతవార్త:** దశాబ్ది ఉత్సవాలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించి మానవ హారంగా ఏర్పడి నిరసన వ్యకం చేశారు. దశాబ్ది ఉత్సవాల పేరిట బిఆర్ఎస్ పార్టీ ప్రజా ధనం వృధా చేసిందని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్, సోమన్నగారి రవిందర్‌రెడ్డి లు మండిపడ్డారు. గురువారం తెలంగాణా అవతరణ దశాబ్ది ఉత్సవాలకు నిరసనగా నర్సాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలోని అంబెద్కర్ చౌరస్తాలో ధర్నా, రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వమించి మానవ హారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు,.. అంతేగాక రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు.అనంతరం అంబెద్కర్ చౌరస్తానుండి కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీగా బయిలు దేరి ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు.ఈమేరకు ఆర్డీఓ శ్రీనివాస్‌లు కు ఒక వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ టిపిసిసి రాష్ట్రప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి , టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్, సోమన్నగారి రవిందర్‌రెడ్డి లు మాట్లాడుతూటిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజా ధనం వృధా చేసింది తప్ప ఒరగబెట్టిందిఏమి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేషం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గుప్త, ఎంపిపి సురేశ్‌నాయక్, నాయకులు హకీం, ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు అశోక్‌గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, నాయకులు రాధాకృష్ణాగౌడ్, శ్రీశైలం యాదవ్, రశీద్, మల్లేష్‌యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకులు మణి దీప్, sనాయకులు కిష్టయ్య పాల్గొన్నారు.

### నీటి యూజీ అర్హత సాధించిన విద్యార్థులు

భారతదేశంలో అతిపెద్ద లెర్నింగ్‌యాప్‌ప్లాట్‌ఫార్మ్ అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది అన్ అకాడమీ ఎందరో విద్యార్థులపాలిట వరంగా వారి కలలను నెర వేర్చే సంస్థగా రోజురోజుకు అభివృద్ధి చెందుతుంది. అంకితభావం, కృషి, పట్టుదలతో నీట్ యూజీ 2023లో అత్యుత్తమ ర్యాంక్‌లను సాధించి సరికొత్త బెంచ్‌మార్క్‌ను నెలకొల్పారు. దాదాపు 2,3000 మంది కంటే ఎక్కువ మంది విద్యార్థులు నీట్ యూజీ అర్హత సాధించారు.



జహీరాబాద్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకుల దృశ్యం

## జహీరాబాద్‌లో కాంగ్రెస్ భారీ ర్యాలీ

**జహీరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ కమిటి పిలుపు మేరకు మాజీ మంత్రి, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ జెట్టి గీతారెడ్డి సూచనల మేరకు జహీరాబాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్ హాజరై నాయకులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు చేసిన హామీలను (దళిత ముఖ్యమంత్రి, దళితులకు 3 ఎకరాల భూమి, పేదలకు ఉచిత నిర్భంద విద్య, రైతు రుణమాఫీ) నెరవేర్చకుండా దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజా ధనాన్ని వృధా చేయడం ఏమిటని ప్రశ్నించారు. పేదలకు 108 ఉచిత అంబులెన్, ధరణితో రైతులకు ఇబ్బందులు, ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం, రాజీవ్ ఆరోగ్య శ్రీ తదితర హామీలు హామీలుగానే మిగిలిపోయాయని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీగా చేరుకుని ఆర్‌డిఓ కార్యాలయంలో ప్రభుత్వ వైఫల్యాలపై వినతి పత్రం అందచేశారు.

## వేలాడుతున్న విద్యుత్ తీగలను పైకి బిగించండి



క్రింది వేలాడుతున్న విద్యుత్ తీగలు

**అల్లాదుర్గం, జూన్22 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని వ్యవసాయ క్షేత్రాల వద్ద విద్యుత్ క్రిందకు వేలాడుతున్నాయని విద్యుత్ అధికారులకు రైతులకు పలు సార్లు విన్నవించినా పెడచెవిన పెడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. అల్లాదుర్గం గ్రామ శివారులోని కొంక శ్రీశైలం, శివరామ్ అనే రైతుల వ్యవసాయ భూముల వద్ద అమర్చిన విద్యుత్ తీగలు పూర్తిగా క్రిందకు వేలాడుతున్నాయని, అటువైపు రైతులు వెళ్లాలంటే జంకుతున్నారన్నారు. రాత్రి వేళ్లల్లో రైతులు అటుగా వెళ్లినా ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందో అన్న భయంతో ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని వ్యవసాయం చేసుకుంటున్నారన్నారు. విద్యుత్ అధికారుల పర్యవేక్షణ కరువవడంతో ఈ విద్యుత్ వైర్లు అక్కడక్కడ క్రిందకు వేలాడుతున్నాయని రైతులు తెలిపారు. ఈ వేలాడుతున్న వైర్లను పైకి బిగించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యం కల్పించాలని అల్లాదుర్గం గ్రామ రైతులు కోరుతున్నారు.

## బీటీ రోడ్డు పనులను పరిశీలించిన జెడ్పీటీసీ

**కొల్చారం, జూన్22 ప్రభాతవార్త:** గత ఎన్నో రోజుల నుండి వరిగుంతం గ్రామం నుండి సబ్ స్టేషన్ వరకు వెళ్లే రోడ్డు ధ్వంసమై ప్రజలు నడవడానికి, వాహనాలు వెళ్లడానికి ఇబ్బందికరంగా మారింది. నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డిల సహకారంతో ఎట్టకేలకు నిధులు మంజూరై రోడ్డు పనులు ప్రారంభం కావడంతో గురువారం స్థానిక జెడ్పీటీసీ సభ్యులు ముత్యంగారి మేఘమాల సంతోష్ కుమార్ పనులను పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని, నాణ్యతలో ఎలాంటి లోపం లేకుండా చూడాలని ఏఈ ఇర్ఫాన్‌ను కోరారు. వర్షాకాలం ఆరంభం అవుతున్న నేపథ్యంలో ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే ఈ రోడ్డు వల్ల చాలా సమస్యలు తొలగి పోతాయని, కాంట్రాక్టర్‌కు, అధికారులకు గ్రామప్రజల తరపున సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు.



రోడ్డు పనులను పరిశీలిస్తున్న సంతోష్‌కుమార్



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తున్న విఠల్

## పేదల సంక్షేమమే బీజేపీ ధ్యేయం : కోణం విఠల్

**పెద్దశంకరంపేట, జూన్22 ప్రభాతవార్త:** పేదల సంక్షేమమే ధ్యేయంగా భారతీయ జనతా పార్టీ పని చేస్తుందని పెద్దశంకరంపేట మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్ అన్నారు. గురువారం పెద్దశంకరంపేట మండలంలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో భాగంగా ఆయన మండల పరిధిలోని రామోజిపల్లి, వీరోజిపల్లి, పెద్దశంకరంపేట, వీరోజిపల్లి తండాతో పాటు ఆయా గ్రామాల్లో నిర్వహించిన ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో పాల్గొన్నారు. తొమ్మిది సంవత్సరాల బీజేపీ పాలనలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికీ తిరుగుతూ కార్యకర్తలు, నాయయకులు ప్రజలకు వివరించారు. ప్రధానమంత్రి మోడీ నేతృత్వంలో తొమ్మిది సంవత్సరాల్లో భారత దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ మహిళా సాధికారత, అందరికీ ఆరోగ్యకరమైన జీవితం, అన్ని వర్గాల వారికి మౌలిక సదుపాయాలు, అభివృద్ధి విషయంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒకే రోజు ఇంటింటికీ బీజేపీ మహాజన్ సంపర్క్ అ భియాన్ కార్యక్రమం ద్వారా అన్ని గ్రామాల్లో 35 లక్షల కుటుంబాలతో బీజేపీ నాయకులు కలిసి ప్రజలకు కేంద్ర ప్రభుత్వ అభివృద్ధిని వివరించడం జరుగుతుందన్నారు. యువకులు, మహిళలు, ప్రజలు అన్ని వర్గాల ప్రజలు బీజేపీ పట్ల ఆకర్షితులవుతున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు బుగుడాల కృష్ణ, బాబు రాథోడ్, వెంకట్, మన్నె కృష్ణ, శ్రీనివాస్‌గౌడ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అమరుల త్యాగాలు మరువలేనివి



అమరులకు శ్రద్ధాంజలి ఘటించి మౌనం పాటిస్తున్న ప్రజాప్రతినిధులు

**అల్లాదుర్గం, జూన్22 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల ఆగాలు మరువలేనివని అల్లాదుర్గం ఎంపీపీ అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా గురువారం మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ అమరులకు శ్రద్ధాంజలి ఘటించి సంస్మరణ తీర్మాణం చేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఎంపీపీ అనిల్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం అసువులు భాసిన అమరుల త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. కుటుంబాలను త్యాగం చేస్తూ ఉద్యమంలో చురుకుగా పాల్గొని తెలంగాణ సాధన కోసం అసువులు భాసిన అమరుల మనో సంకల్పం గొప్పదని అన్నారు. నీళ్లు, నిధు, నియామకాల కోసం సాగిన తెలంగాణ పోరాటంలో ఆశించిన లక్ష్యాలు నెరవేర్చడతో పాటు విభిన్న రంగాల్లో పురోగతి సాధించామని, అమరుల ఆత్మకు తప్పకుండా శాంతి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దశరథ్, ఎంపీటీసీలు జెమిని భాయ్, మంజుల, దుర్గయ్య, మండల సిబ్బంది, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కళాన్ శెట్టిపల్లిలో అమరువీరులకు ఘన నివాళులు

**వెల్దుర్తి, జూన్22 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కళాన్ శెట్టిపల్లి గ్రామంలో గురు వారం అమర వీరులకు ఘన నివాళులు అర్పించారు. రెండు నిమిషాల పాటు మౌనం పాటించి వారి త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఎంతో మంది అమరులు అసువులు భాసారని, వారి ఆత్మ బలిదానాలతో తెలంగాణ ఏర్పాటైందన్నారు. సర్పంచి లత శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు సుధాకర్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, విద్యార్థులు



ఎల్‌ఓసిని అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్, చిత్రంలో ఎమ్మెల్యే, డిసిఎంఎస్ చైర్మన్‌ల దృశ్యం

## సూరారం గ్రామ వాసికి రూ.2.50లక్షల ఎల్ఓసి

**సదాశివపేట, జూన్ 22, ప్రభాతవార్త:** సదాశివపేట మండలంలోని సూరారం గ్రామానికి చెందిన అలియాబి అనారోగ్యంతో అవస్థలు పడుతున్న విషయం తెలుసుకున్న సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు, హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ 2లక్షల 50వేల రూపాయల ఎల్ఓసిని గురువారం అందచేశారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని కలెక్టర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అలియాబి కుటుంబ సభ్యులకు ఎల్ఓసిని అందచేశారు. జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, గ్రంథాలయ చైర్మన్ నరహరిరెడ్డి, సంగారెడ్డి బిఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, సదాశివపేట మండల అధ్య క్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, మండల మాజీ కో–ఆప్షన్ సభ్యులు సలావుద్దీన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బేగరి సుధాకర్, న్యాల్‌క ల్ జడ్పీటిసి సభ్యురాలు బోడ స్వప్న భాస్కర్ పాల్గొన్నారు.

## సాయినగర్‌లో గడపగడపకు బిజెపి

### -బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి



సాయినగర్‌లో ఇంటింటికి కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు

**రామచంద్రాపురం, జూన్ 22, ప్రభాతవార్త:** రామచంద్రాపురం పట్టణంలోని సాయినగర్, 281 పోలింగ్ బూతు నందు గురువారం భారతీయ జనతా పార్టీ గడప గడపకు బిజెపి కార్యక్రమాన్ని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి, దుబ్బాక నియోజకవర్గ పాలక్ డాక్టర్ సి అంజిరెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయా కాలనీలోని ప్రతి గడప గడపకు వెళ్లి భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తన 9 సంవత్సరాల పాలనలో భారత దేశానికి అందించిన సేవలను, పేదల కోసం అమలు చేస్తున్న పథకాలపై వివరించి కరపత్రాలను పంపిణి చేసి ఇంటి తలుపులకు స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో కాలనీ గౌరవ అధ్యక్షులు దేవేందర్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు పెంటరెడ్డి, రామచంద్రపురం డివిజన్ ప్రధాన కార్యదర్శి బాలరాం, నాయకులు భూపాల్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్, రాంబాబు, నారాయణ, శేఖర్ గౌడ్, నవీన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మల్లేష్ ముదిరాజ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సభకు కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి



సిఎం కేసీఆర్ సభకు నాయకులతో కలిసి తరలివెళుతున్న కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి దృశ్యం

**రామచంద్రాపురం, జూన్ 22, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పటాన్‌చెరులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు చేయనున్న సందర్భంగా కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి ఆధ్వర్యంలో రామచంద్రాపురంలోని లక్ష్మీ గార్డెన్స్ నుంచి భారతీ నగర్ డివిజన్ కాలనీ డైరెక్టర్లు, బిఆర్ఎస్ నాయకులు, బిఆర్ఎస్ మహిళా సంఘాల నాయకులు, సర్కిల్, డివిజన్ నాయకులు భారీ కాన్వాయ్‌తో తరలివెళ్లారు. కార్యక్రమానిక తరలివెళ్లిన వారిలో రామచంద్రాపురం కార్పోరేటర్ పుష్పనగేష్ యాదవ్ బిఆర్ఎస్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, ఆయా డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## తార కళాశాలకు గేటు ఏర్పాటు

### -రూ.1లక్ష 80వేలు అందించిన రాజు



తారా డిగ్రీ కళాశాలకు గేటును బిగిస్తున్న దృశ్యం

**సదాశివపేట, జూన్ 22, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని తారా డిగ్రి కళాశాల ప్రిన్సిపాల్ సూచన మేరకు బిఆర్ ఎస్ రాష్ట్ర నేత, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు 1లక్ష 80వేల రూపాయలు వెచ్చించి గేటు ఏర్పాటుకు బుధవారం శ్రీకారం చుట్టారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం కళాశాలలో నిర్వహించిన విద్య దినోత్సవం సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పులిమామిడి హాజరుకాగా కళాశాల ప్రిన్సిపల్ కళాశాలకు గేటు లేనికారణంగా కళాశాల ప్రాంగణంలో చెత్తాచెదారం, పగిలిన సీసాలు పారేయంతో విద్యార్థులకు ఇబ్బందులు కల్గుతున్నట్లు రాజు దృష్టికి తెచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ సూచన మేరకు బుధవారం రాజు 1లక్ష 80వేల రూపాయలు వెచ్చించి కళాశాలకు గేటు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. కళాశాలకు గేటు ఏర్పాటు పనులు షురు కావడంతో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పులిమామిడి రాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

## బోరుబావి పనులు ప్రారంభం

**చిన్నశంకరంపేట,జూన్ 22, ప్రభాతవార్త:** మండల పరిధి వెంకట్‌రావుపల్లిలో మైనంపల్లి స్వచ్ఛంద సంస్థ చైర్మన్ మైనంపల్లి రోహిత్ గురువారం బోరుబావిని తవ్వించారు. గ్రామంలో నీటి సమ స్య ఉందని గ్రామస్థులు, సభ్యులు పరశురాం, భరత్‌లు మైనంపల్లి రోహిత్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించి బోరు బండిని పంపి బోరు బావి పనులను ప్రారంభింపచేశారు. లచ్చపతి,వెంకటేశం తదిత రులున్నారు.

### అత్యాధునిక టైల్ ఫిక్సింగ్‌పై రోఫ్ పిడిలైట్ అవగాహన

నిర్మాణ రసాయానాల తయారీలో అగ్రగామిగా ఉన్న పిడిలైట్ టైల్ ఫిక్సిగ్ కోసం ట్రెడిషనల్ సెలక్షన్ ఉపయోగించడం వల్ల కలిగే పరిణామాలపై అవగాహనను పెంచే కొత్త ప్రచారాన్ని ప్రారంభించినట్లు పిడిలైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ సుధాన్షువాట్స్ తెలిపారు.



తెలంగాణ అమరవీరుడు లక్ష్మన్ యాదవ్ సమాది వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు



అమరవీరులకు ఆత్మశాంతికి మౌనం పాటిస్తున్న సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ దృశ్యం



మండల పరిషత్ కార్యాలయంలో ఇషాంత్‌రెడ్డికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# తెలంగాణ అమరవీరులకు నివాళులు

**జహీరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన గురువారం అమరవీరులకు నివాళి కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు తెలంగాణ అమరవీరుడు సిరిసిగ లక్ష్మణ్ యాదవ్‌కు నివాళులు అర్పించారు. హోతి (బి) గ్రామంలోని లక్ష్మణ్ సమాధి వద్దకు పార్టీ నాయకులు, అధికారులతో చేరుకుని లక్ష్మణ్‌కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ కోసం నియోజకవర్గానికి చెందిన లక్ష్మణ్ యాదవ్ చేసిన త్యాగం మరువలేనిదన్నారు. కార్యక్రమంలో దశబ్ది ఉత్సవాల ప్రత్యేక అధికారి జయదేవ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుండప్ప, ఇప్పెపల్లి సొసైటీ చైర్మన్ మచ్చందర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాములు, పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దిన్, మొగుడంపల్లి మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు బంగారు సురేష్, మాజీ జడ్పీటిసి సభ్యులు మాణెమ్మ, ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షులు నారాయణయాదవ్, మాజీ కౌన్సిలర్ బండి మోహన్, గ్రామ సర్పంచ్ ఫర్వేజ్, నాయకులు ఇజ్రాయిల్ బాబి, రాంచందర్, వరాలు, సత్యం ముదిరాజ్, రవి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

### మేదపల్లిలో అమరవీరులకు..

**ఝరాసంగం, జూన్ 22, ప్రభాతవార్త:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన గురువారం అమరులకు నివాళి కార్యక్రమాన్ని పురస్కరించుకుని మండలంలోని మేదపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో తెలంగాణ అమరవీరులకు నివాళి అర్పించే కార్యక్రమం నిర్వహించారు. అమర వీరులకు ఆత్మ శాంతి కలగాలని గ్రామ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులను, నాయకులు, గ్రామస్థులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ మాట్లాడుతూ అమరుల త్యాగ ఫలితమే ప్రత్యేక తెలంగాణ అని, అమరులను కలకాలం గుర్తించుకోవాలని అవసరం ప్రతి తెలంగాణ బిడ్డపై ఉందన్నారు.

### మండలంలో ఇషాంత్‌రెడ్డికి నివాళులు

**న్యాల్‌కల్, జూన్ 22, ప్రభాతవార్త:** తెలంగాణ దశబ్ది ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన గురువారం అమరవీరులకు నివాళులు కార్యక్రమాన్ని మండలంలోని ఆయా గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని బసంత్‌పూర్ గ్రామానికి చెందిన బిటెక్ విద్యార్థి ఇషాంత్‌రెడ్డి ప్రత్యేక తెలంగాణ సాధన కోసం ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణలో నిప్పంటించు కుని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలంగాణ వాసులకు విధితమే. గురువారం అమరవీరులకు నివాళులు కార్యక్రమాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని మండల పరిషత్ కార్యాల యం, మండలంలోని మెటల్‌కుంట, మల్గి తదితర గ్రామాల్లో ఇషాంత్‌రెడ్డి చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి, మెట లక్‌కుంట సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం ప్రధాన కార్యదర్శి పీటర్ రాజు, మల్గి సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు జెట్‌గొండ మారుతి యాదవ్, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు శ్రీపతి, విఠల్, గోవర్ధన్, మాణిక్, వసంత, సుకుమారి, జగదేవి, శివలీల పాల్గొన్నారు.



మల్గి పంచాయితీలో ఇషాంత్‌రెడ్డికి నివాళులు అర్పిస్తున్న సర్పంచ్ మారుతి యాదవ్

### అమరవీరులకు నివాళులు అర్పించిన మండల సభ

**జహీరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన గురువారం అమరవీరులకు నివాళులు కార్యక్రమాన్ని పురస్కరించుకుని నిర్వహించి ప్రత్యేక మండల సర్వసభ్య సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు అమరవీరులకు నివాళులు అర్పించారు. ఉదయం 11.30 గంటలకు ఎంపిడిఓ సుమతి అధ్యక్షతన సమావేశం అయిన సభ్యులు, అధికారులు అమరవీరుల సంస్మరణ సందేశాన్ని సభలో వినిపించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఎంపిడిఓ వి సుమతి, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



మండల సభలో అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధుల దృశ్యం